సిపిఐ 99 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

సిపిఐ వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : సిపిఐ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నేడు జిల్లా వ్యాప్తంగా జండా ఆవిష్కరణ, సమావేశాలు జయ ప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్య దర్శి గాలిచంద్ర పిలుపునిచ్చారు. సోమవా రం స్థానిక సిపిఐ కాలంలో జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి స్వాతంత్ర సంగ్రామంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం వీరోచిత

-2లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 26, డిసెంబర్ 2023 | 8 పేజీలు

ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాస్టర్లు చర్చిలలో, ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే దేవుని ఆశీస్సులు పొందారు.సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు బట్టలు పంపిణీ, అన్నదానం లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వమానవ వాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని ఆయన బోధనలు శాంతి స్వేచ్ఛ దయ ప్రేమ మార్గాలు నేటి మానవవాళికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవవాళికి మహోన్నత సందేశాలను ఇచ్చారన్నారు.డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ సంబరాలు కొనసాగాయన్నారు. పంజం సుకుమార్ రెడ్డి, ముప్పాల హేమనవర్మ , రామిరెడ్డి ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, సిడి నాగేంద్ర యాదవ్, మలిశెట్టి వెంకటరమణ, తొండం రాజేంద్ర, పందేటి జనార్దన్ రాజు, కొరముట్ల చంద్రశేఖర్, డివి రమణ,దామర్ల సిద్దయ్య, శ్రీకారం శివయ్య, మస్తాన్ రాయల్, అధికారులు, అనధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పసందైన విందును స్వీకరించారు. పార్టీ కార్యకర్తలు విలువైన సేవలు అందించారు. పలువురు ఎమ్మెల్యేని, తనయులను శాలువాలతో ముంచెత్తి అభిమానాన్ని చాటుకున్నారు.

సీఎం జగన్ పర్యటనలో...

పోలీసుల అత్యుత్సాహం

పాత్రికేయులపై దురుసు ప్రవర్తన - పెళ్లికి వచ్చిన వారంతా రోడ్లపై నాలుగు గంటల పాటు నిలిపివేత

మైదుకూరులోని బద్వేల్ రోడ్డు జాతీయ రహదారి రెండు కిలోమీటర్ల వరకు దిగ్బంధం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి కుటుంబ వివాహ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలు, మంత్రులు మైదుకూరు కి వస్తున్న విషయం తెలియగానే మైదుకూరు పట్టణంలో వివాహ వేడుకకు సీఎం హాజరైన సందర్భంగామైదుకూరు లోని బద్వేల్ రోడ్డు జాతీయ రహదారి రెండు కిలోమీటర్ల వరకు దిగ్బంధం అయ్యింది వివాహానికి హాజరు కావడానికి వచ్చిన అతిథులను రోడ్లపై అడ్డుకొని నిలబెట్టిన పోలీసులు పెళ్లికి పిలిచి అవమానిస్తారా అంటూ అతిథుల ఆగ్రహం వ్యక్తం చేశారు. పెళ్లికి వచ్చిన బంధువులంతా గిఫ్ట్ లు పట్టుకుని రోడ్లపైనే మండుటెండలో కాలయాపన వచ్చిన బంధువులు వచ్చినట్లు ఇళ్లకు తిరుగు ప్రయాణం కొందరిని అనుమతించి మరికొందరిని రోడ్లపై అడ్డుకోవడం ఏంటని పోలీసులపై అతిథుల ఆగ్రహం ఓట్లు వేసి గెలిపించిన ప్రియతమ నేత సీఎం జగన్ ను చూడడానికి వస్తే ఆపేయడం ఏంటని ప్రశ్నించిన ప్రజలు సీఎం ఇటువంటి కార్యక్రమాలు వల్ల సీఎం జగన్ కు చెడ్డ పేరు అని ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు సీఎం జగన్ పర్యటనలో పోలీసులు అత్యుత్సాహం చూపారని అని చెప్పవచ్చు న్యూస్ కవరేజ్ కోసం వెళు న్న జర్నలిస్టులపై ఐడెంటి కార్డు చూపించిన కూడా దురుసుగా ప్రవర్తిస్తున్న పోలీసులు మీసాలు తిప్పుతూ బూతులు మాట్లాడుతూ రౌడీలా ప్రవర్తించిన కొంతమంది పోలీసులను చూసి ప్రయాణికులు అటు పెళ్లికి వచ్చిన బంధువులు భయభ్రాంతులకు గురి అయ్యారు. జర్నలిస్టుల పైన ఈ విధంగా మాట్లాడుతుంటే సామాన్య ప్రజలపై ఇటువంటి పోలీసులు ఏ విధంగా రక్షణ కల్పిస్తారు అర్థమవుతుందని పెళ్లికొచ్చినవారు. నిరాశతో ముక్కు మీద వేలు వేసుకుని చూడవలసిన పరిస్థితి వచ్చింది.

తంబళ్లపల్లెలో స్పీడ్ పెంచిన సైకిల్

బూచిపల్లిలో ఘనస్వాతం పలికిన టిడిపి శ్రేణులు- రాబోవు ఎన్నికలలో టిడిపి గెలుపే ధ్యేయం

పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

విశాలంధ్ర- బి.కొత్తకోట : తెలుగుదేశం పార్టీ గెలిపే ధ్యేయంగా పనిచేస్తామని ప్రముఖ పారిశ్రామికవేత్త టీడీపీ యువ నాయకుడు జయచంద్ర రెడ్డిఅన్నారు . ఆయనసోమవారం నియోజకవర్గంలోని బూచిపల్లిలో చెన్నకేశవ స్వామిదేవాలయంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలసి పూజలునిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయనకు బూచుపల్లి గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంలో ఏపార్టీ నాయకుడైన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడా నికి ఆనవాయి తీగా బూచిపల్లి గ్రామం వస్తున్నదని అందుకని తాను కూడా ఇక్కడి నుంచే ప్రచారం మొదలు పెట్టానన్నారు అలాగే. తంబళ్లపల్లి నియోజకవర్గం లో టిడిపి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని తెలుగుదేశం జెండా ఎగరవేయడమే లక్ష్యం అన్నారు. ప్రపంచ పటంలో ఆంధ్ర రాష్ట్రాన్ని చూపించినటువంటి ఏకైక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. దేశ విదేశాల్లో తనకున్న యువ పారిశ్రామికవేత్తల పరిచయాలతో తంబళ్ళపల్లి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి తనవంతు

-2లో

‘భవిష్యత్తుకు గ్యారెంటీ’కి అనూహ్య స్పందన

అడుగడుగునా బత్యాలకు,ఆతికారికి జననీరాజనం

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగు యువత అసెంబ్లీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మరియు మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గగ్గుటూరి హుమయున్ ఆధ్వర్యంలో సోమవారం మన్నూరులోని 26, 27వ వార్డులలో టిడిపి, జనసేన నాయకులు నిర్వహించిన బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

-2లో

బాలక్రిష్ణ అభిమానుల సందడి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా సినీ చరిత్రలో వరస గా అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలకు ఒక్కొక్క సినిమాకు కోటి రూపాయలు పైగా వసూళ్లు చేసి చరిత్ర సృష్టించిన సందర్భంగా పవిత్రమైన క్రిస్మస్ పండుగరోజు ఎస్ఆర్ సినిమా థియేటర్ లో కేక్ కట్ చేసి సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని జిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు పోతుగంటి పీరయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిని చరిత్రలో చరిత్ర సృష్టించాలన్న తిరగరాయాలన్నా అది ఒక నందమూరి బాలకృష్ణ అన్నారు. భారీ బడ్జెట్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా వసూళ్లు సాధిస్తున్న ఏకైక హీరో బాలకృష్ణ అని ఆయన రాజకీయాలలో ప్రజా సేవ చేస్తూ సమాజ సేవ చేస్తూ మాకందరికీ ఆదర్శప్రాయుడుగా నిలిచాడని ఆయన అడుగుజాడ ల్లోనే తాము కూడా ప్రజా, సంఘసేవ కార్యక్రమాలు చేస్తున్నామని రక్తదానం, అన్నదానం, వస్త్రదానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని అన్నారు. ఎవరు ఏమన్నా మా ఆరాధ్య దేవుడు బాలకృష్ణ అని అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా తనయుడుగా ఒకే మూస పాత్రలు పోషించకుండా వివిధ రకాలైన పాత్రలలో నటిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఇబ్రహీం ఖాన్, చికెన్ భాష, సుధాకర్ యాదవ్, గిరి, గంగన్న, రమణ, ప్రసాద్ నాయుడు, ఖాసిం, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

క్రిస్మస్ అంటే లోక రక్షకుడు ఏసుప్రభు జన్మదినం

విశాలాంధ్ర -సుండుపల్లె : క్రిస్మస్ అంటే లోక రక్షకుడు జన్మించిన రోజుగా ఎంతో పవిత్రమైన దినంగా పండుగ లాగా జరుపుకుంటారని డాక్టర్ డేవిడ్ రెడ్డి పేర్కొన్నారు క్రిస్మస్ వేడుకలను ఘనంగా దైవ బోధకుడు (పాస్టర్) డాక్టర్ డేవిడ్ రెడ్డి సోమవారం బెతనియ్య ప్రార్థన మందిరంలో ఒక రక్షకుడు జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారని ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని,తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని పేర్కొన్నారు.నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం,దాతృత్వం,త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మాన వాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందే శాలని అన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు,దీవెనలు ప్రజలకు ఉండాలని కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రార్థన మందిరాలలో క్రైస్తవ సోదరీ సోదరీమణులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

.. జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) పోరాటాలు నిర్వహించిం దన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయ కరణ అవిశ్రాంతంగా పోరాడి విజయం సాధించింది అన్నారు. వెట్టి చాకిరి నుండి విముక్తి, అంటరానితనంపై అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. కేంద్రంలో మోడీ పాలనలో శ్రవజీవుల రెక్కల కష్టంతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థల కార్పొరేటీకరణ ద్వారా సంపద కొంతమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించబడి ప్రజలు దోపిడీ చేయబడు తున్నారన్నారు. పేదరికం దారిద్రం నిరుద్యోగం పెరిగిం దన్నారు. ప్రజలపై పన్నుల భారం పెరిగి సామాన్యుల జీవనం కొంటుపడిం దన్నారు. సమైక్యత సమగ్రత కు ముప్పు వాటిల్లిందన్నారు. ప్రజలు ప్రజా సమస్యలు పక్కకు నెట్టబడి ప్రజల మధ్య వైశాల్యాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపిని రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఎండగట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ పాలన విధ్వంసపాలనగా మారిందని అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయం గా మారిన రాయలసీమ అందులో కడప జిల్లా మరో మారు కరువు వార్తలు పడ్డది అన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, నీటిపారు దల ప్రాజెక్టుల పూర్తి ద్వారా గ్రామానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు లక్ష్యం నెరవేరలేదన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సమానత్వం చేసేందుకు సిపిఐ

డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఉద్యమం ఆగదు: ఏఐటీయూసీ

విశాలాంధ్ర -సుండుపల్లె : రాష్ట్ర వ్యాప్త నిర్వాహక సమ్మెలో భాగంగా సుండుపల్లెలో 14వ రోజు అంగన్వాడీ కార్మికులు హిందు త్వంగా ఒంటి కాలు పైన దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగేశ్వరి మాట్లాడుతూ..గత ఎన్నికల సమయంలో అధికారంలోకి రావాలనే దురాలోచన తో అంగన్వా డీలకు హామీలు గుప్పించి అధికారం లోకి రాగానే సీఎం జగన్ మోహన్ రెడ్డి వారిని నమ్మించి మోసం చేశారని అంగన్వాడీ లకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, తమ న్యాయపరమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం సమ్మెలు చేస్తుంటే ఉద్యో గుల మధ్య చిచ్చు పెట్టి అంగన్వాడి సెంటర్లను తాళా లను పగల కొట్టడం సిగ్గుచే టు అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని అపద్ధపు బూట కపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి అంగ న్వాడి కార్యకర్తల కు రూ 1000, అయా లకు కేవలం రూ 500 మాత్రమే పెంచి వారిపై పని భారం మోపారని విమర్శించారు. వారిపై వేధిం పులు కూడా అధికమయ్యాయని, రాజకీయ అండతో వారిపై ఒత్తిడి కూడా జరుగుతోం దన్నారు.గత నాలుగన్నర ఏళ్లలో ఈ ప్రభుత్వం సకాలంలో వారికి జీతాలు సకాలంలో చెల్లించక పోగా టిఏ, డిఏ, అలవెన్సులు చెల్లించలేదని విమర్శించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయ క్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సుజాత అధ్యక్షు లు సంధ్య, వీరబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ రజిని, రామ తులసి, పద్మ,సంధ్యా భారతి లోకేశ్వరి స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

గుట్టల ఆక్రమణను అడ్డుకున్న గ్రామస్థులు

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ ప్రభుత్వ భూములు కొంత మంది జెసిపి తో గుట్టలు ఆక్రమణ చేస్తుంటే అదే గ్రామానికి చెందిన కొంత మంది. అడ్డపడి జెసిపిలను తరిమేసినట్లు ఆ గ్రామ నాయకులు తెలిపారు. మండలంలోని గోపగుడి పల్లె పంచా యతీ పరిధిలోనే సర్వేనెంబర్ 997 లో 100 ఎకరాలు విస్తీర్ణం కలిగిన కుందేలుగట్ట ఆయకట్టు బంజరు కలదు ఈ భూమిని స్థానిక గ్రామంలోని కొందరు జెసిబి లతో సోమవారం గుట్టను చదును చేస్తూ ఉండగా అదే గ్రామానికి చెందిన కొందరు నాయ కులు జెసిపిని అడ్డగిం చారు. ఈ విషయంపై ఎం దుకు చదును చేస్తున్నా రని అడిగారు వారు గ్రామ అధికారులను.అడగగా వారు గుట్టలను చదును చేసుకోండి పట్టాలిస్తామని తెలిపినట్టు అక్రమ దారులు గ్రామస్తులకు వివరిం చారు.ఈ గుట్ట చదును చేయడం వల్ల గ్రామంలోనే పశువులకు మేక లకు బర్రెలకు మేత లేకుండా పోయే పరిస్థితి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికే గుట్ట అర్థం వరకు చదును చేశారని వారు తెలిపారు అధికారు లు మాత్రం చూసిచూసినట్లు ఉండిపోతున్నారు ప్రస్తుతం గ్రామ స్తులు ఈ అవినీతికి పాల్పడు తున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తు న్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని భూమి ఆక్రమణ కాకుండా చూసుకోవా లని గ్రామ స్తులు కోరారు. ఈ విషయంపై ఎమ్మా ర్వో అరవింద్ కిషోర్ ను వివరణ అడగా గుట్టలో వాగులు వంకలు ఇలాంటివి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరికైనా సాగు చేసుకుంటూ ప్రభుత్వభూములు ఉండి పరిశీలించి వారికి పట్టాలు ఇస్తామని చెప్పాము అని ఆయన అన్నారు.

'భవిష్యత్‌కు గారెంటీ'కి అనూహ్య స్పందన

(మొదటి పేజీ తరువాయి) టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి భత్యాల చెంగల్ రాయుడు, జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా హుమయున్ క్రేన్ సహాయంతో భారీ గజమాలతో బత్యాల, దినేష్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులో పర్యటించి భవిష్యత్తుకు గ్యారెంటీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీధి వీధినా బాణసంచ పేలుస్తూ, పూలు వెదజల్లుతూ డిజేలతో ప్రజలు జననీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక బహిరంగ సభలో బత్యాల మాట్లాడుతూ అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ 20 వేలు ఆర్థిక సహాయం, తల్లికి వందనం, మహాశక్తి, దీపం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం, బీసీల రక్షణ చట్టం, ఇంటింటికీ మంచి నీరు, ఐదేళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసి పూర్ టు రిచ్ నినాదంతో పేదలను సంపన్నులు చేయడం వంటి అనేక పథకాలు గురించి వివరించారు. అతికారి దినేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు టీడీపీ-జనసేన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఇందుకు నిదర్శనం విజయవాడలో జరిగిన యువగళం ముగింపు సభకు భారీగా తరలివచ్చిన జన సందోహమే నిదర్శనమని తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన ప్రభంజనాన్ని వైసీపీ తట్టుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

... స్వీడ్ పెంచిన సైకిల్

(మొదటి పేజీ తరువాయి) కృషి చేస్తానని తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గం వెనుకబడ లేదని కొందరు వారి స్వలాభం కోసం వెనక్కు నెట్టేసారని దుయ్యబట్టారు. కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతంలో తంబళ్లపపల్లి నియోజక వర్గం ఉందని ఈ ప్రాంతంలో ఉన్న యువత మొత్తం ఉపాధి లేక పొరుగు రాష్ట్రం కర్ణాటక కు అధిక సంఖ్యలో తరలిపోతున్నారని ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పారిశ్రామిక కారిడార్ గా మారుస్తా మని అందరూ కలసికట్టుగా తంబళ్లపల్లిలో తెలుగు దేశం జెండాను ఎగురవేయడానికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేశవ రాజన్న రమేష్ బీరంగి సుబ్బన్న సంపత్ కోట మాజీ సర్పంచ్ కిట్టన్న పట్టా చంద్రమోహన్ రెడ్డి డాబా రామ్మోహన భాస్కర్ పద్మనాభ స్వామి .శంకర .మస్తాన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల అభివృద్ధిపై తులసిరెడ్డి విమర్శలు

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల ప్రాంత అభివృద్ధి పై పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ వైఖరి చూస్తుంటే సొమ్ము కడిది - సోకొ కడిది అన్నట్లుగా ఉందన్నారు. పులివెందుల నియోజక వర్గం లో కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని జగన్ తన ఖాతాలో వేసుకోవడం శోచనీయ మన్నారు. జగన్ పాలనలో పులివెం దుల నియోజకవర్గం అసాంఘిక శక్తుల అడ్డాగా తయారయిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కళకళ లాడిన ట్రిపుల్ ఐటీ కళాశాల జగన్ పాలనలో నిధుల కొరతతో వెలవెల పోతోందన్నారు. నియోజక వర్గంలో ప్రధాన మైన వేంపల్లి - రాయచోటి రోడ్డు ప్రయాణి కులకు భూలోకంలో యమలోకం చూపిస్తోంది. పులివెందుల పట్ట ణం లో జగనన్న ఇళ్ళ కాలనీ క్రింద 7073 ఇ ల్లు మంజూరు కాగా 5 ఇల్లు మాత్రమే పూర్తి అ య్యాయి. జగన్ పాలనంతా కట్టుకథలతో కాలం గడుపుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కు ప్రజలు గుణపాఠం చెబుతారని వెల్లడించారు.

క్రీస్తు ద్వారానే పాపులకు రక్షణ

విశాలాంధ్ర-లింగాల: యేసు క్రీస్తు ద్వారానే పాపు లకు రక్షణ కలుగు తుందని దైవసేవకు డు మహేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక అఖిలభారత బేతేలు ప్రార్థన మందిరంలో సోమవారం పాస్టర్ తిమోతిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు ఈ లోకానికి రావడం వల్ల లోకంలోని పాపులకు రక్షణ కలిగిందన్నారు. యేసు బోధించిన బోధన లు ఆయన అనుస రించిన మార్గాలను అంద రూ ఆచరించా లన్నారు. పెద్దకుడాల, పార్న పల్లె, కోమన్నూతల తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఆయా గ్రామాల క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు.

నేడు దర్గా ఆశ్రమంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని శ్రీ దర్గా దర్బార్ సాయి నగరంలో మంగళవారం ఉదయం శ్రీ దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు నిర్వహి స్తున్నట్లు ఆలయ దర్గా స్వామి కార్యనిర్వాహకులు సత్యమయ్య శంకర్ స్వాము లు అన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఉదయం పదిన్నర గంటలకు పంచామృత అభిషేకాలు పూజలు ఒంటిగంటకు నారాయణ స్వామి సేవా కార్యక్రమాలు అనంతరం అన్న దాన కార్యక్రమం ఉంటుందన్నారు సాయంత్రం ఐదు గంటలకు దర్గా నందు ఖాదరవల్లి బాబా సాహెబ్ జండా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ దర్గా సాయిని పల్లకి ఉత్సవాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రజలు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక పాలరెడ్డి ఫంక్షన్‌హాలులో సోమవారం పూర్వపు విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి గురువులను వారు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారందరూ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశా రు. కార్యక్రమంలో రామనాథ జయ ప్రకాష్ మధు రమేషు చంద్రశేఖర్ భాష మంజునాథరెడ్డి సినీ నిర్మాత వేణు భాస్కర్ రాజా రమేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ కలయికతో వైసీపీ పతనం ఖాయం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : రాష్ట్రంలో జరుగుతున్న పరిణామం చూస్తుంటే జనసేన, తెలుగుదేశం కలయికతో వైసీపీ పతనం ఖాయమైందని రోజు రోజుకు చూస్తుంటే వైసీపీగ్రాఫ్ పడిపోతోందని అందుకు నిదర్శనం గత ఆదివారం ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌తో ప్రత్యేక సమావేశం జరిగిందని ఆయనఅన్నారు.ముఖ్యంగా పవన్ కల్యాణ్‌కు రాష్ట్రంలో రోజురోజుకు అభిమానం పెరుగుతోందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలోపేతమైందని శ్రీనివాసులరాజు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రతిరోజు జనసేన కార్యకర్త తో ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొంటున్నా రన్నారు. ఒంటిమిట్ట జనసేన నాయకుడు కట్టా మల్లి గత వారం రోజులుగా ఒంటిమిట్ట మండలంలో గంగపేరూరు, పెన్నపేరూరు, చిన్నకొత్తపల్లె బీసీ కాలనీ, నర్వకాటిపల్లె ఎస్సీ కాలనీ, కొత్తమాధవరంలోని ముకుందా శ్రమం వద్ద తన కార్యకర్తలతో పది రోజులుగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన కలయికను బలోపేతం చేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బుడ్డు వంశీ, కొత్తపల్లె నరసింహులు, గంగపేరూరు పెంచలయ్య, రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, రామిరెడ్డి, ఫయాజ్, షంషీర్, షామీర్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర పోటీలు

విశాలాంధ్ర - మైలవరం : మండలం లోని గ్రామ సచివాలయంల లో నేటి నుంచి జనవరి 9వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర పోటీలు జరగనున్నట్లు మండల అధ్యక్షురాలు చెరెడ్డి సావిత్రి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి లు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎంపిపి దంపతులు మాట్లాడుతూ మంగళవారం ఉదయం మండలంలోని అన్ని గ్రామ సచివాలయం లలో పోటీలు ప్రారంభం అవుతాయని అన్నారు. గ్రామ సచివాలయం లలో గెలిచినావారికి జనవరి 10 వ తేదీ నుండి జనవరి 23 వ తేదీ వరకు మండల కేంద్రంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులు ప్రతి ఒక్కరూ పోటీలలో పాల్గొనాలని కోరారు. క్రీడలలో పాల్గొనేవారు క్రీడా స్ఫూర్తితో ఆడాలని, వ్యక్తి గత ద్వేషం ఉండకూడదని సూచించారు. పోటీలలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ మొదలైన ఆటలు వుంటాయని అన్నారు.అధికారులు అందుకు తగ్గ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఎంపిపి సావిత్రి ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

వైభవంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తాం: గంటా నరహరి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : వచ్చే సంక్రాంతి పండుగ రోజు మండల కేంద్ర మైన ఒంటిమిట్టలోని బండలాగుడు పోటీలు నిర్వహిస్తా మని రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు గంటా నరహరి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని బండలాగుడు పోటీ చేసే స్థలాన్ని పరిశీలించారు. ఈస్థల పరిశీలనకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లె బొబ్బిలి రాయుడు, కొత్తపల్లె వెంకటయ్య, పసుపులేటి వెంకటరమణ, టీడీపీ కార్యకర్తలు అందరూ కలిసి స్థలాన్ని పరిశీలించి బండలాగుడు పోటీలకు అనువైన స్థలమని వారు చెప్పడంతో గంటా నరహరి సుముఖత వ్యక్తం చేసి మొదటి బహుమతి లక్ష 116 రూ. రెండవ బహుమతి రూ.70వేలు, మూడవ బహుమతి రూ.50వేలు ఉంటుందని పాల్గొన్న ప్రతి కాడికి రూ. 10వేలు నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ పోటీలు సంక్రాంతి రోజున 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగుతాయని ఈ పోటీలు కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తామన్నారు. పోటీలు చూసేందుకు కోదండరామాలయం నుంచి బండలాగుడు పోటీల వరకు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన ఒంటిమిట్ట మండల ప్రజలను, టీడీపీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సంక్రాంతి రోజున పశుపోషకాలను జరుపుకునే పండుగ అని మన సాంప్రదాయాన్ని పోగొట్టుకోకుండా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తద్వారా రైతులందరు ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు,కొత్తపల్లె వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ నాగమునిరెడ్డి, పసుపులేటి వెంకటరమణ, పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలమకూరులో ఎమ్మెల్యే పర్యటన

వసతుల కల్పనకు ప్రాధాన్యం- అభివృద్ధే అజెండా: డా.సుధీర్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధిలో ని చిలమకూరు గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన వీధులలో కాలినడకన పర్యటిస్తూ ప్రతి ఇంటి వద్ద ప్రజలతో మమేకమవుతూ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిచ్చామన్నారు. అందులో భాగంగానే గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధా న్యతనిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జరగనున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నాయకులకు బాణాసం చా పేలుళ్ళ, పూలమాలలతో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కొంత మంది దుశ్శాలు వలతో సత్కరించారు. తేనేటి విందు ఇచ్చేందుకు పోటీలు పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శేఖర్, ఎంపీటీసీ సభ్యులు కొండయ్యతో పాటు మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రఘు నందన్‌రెడ్డి, మల్లికార్జున, శివరాముడు, పుల్లయ్య, మునెయ్య పాల్గొన్నారు.

ఏ కారణంతో నన్ను తొలగించారు.. సమాధానం చెప్పాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో మాజీ టిడిపి మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు ఇమ్రాన్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప టిడిపి ఇన్చార్జి మాధవి రెడ్డిపై ఘాటుగా విమర్శించారు. నాకు టిడిపి మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు పదవి ఇచ్చింది రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అని, మీరు ఎవరు నన్ను తొలగించడానికి అంటూ ధ్వజమెత్తారు. నా తప్పు ఏమైనా జరిగిందా ఎందుకు నన్ను తొలగిచ్చారో సమాధానం చెప్పాలన్నారు. నేను వేరే పార్టీకి ఏమైనా సపోర్ట్ చేస్తున్నానా మరి పార్టీ నుంచి నన్ను ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. కనీసం పార్టీ నుంచి తొలగిస్తున్నామని నాకు ఏమైనా షోకాజ్ నోటీస్ అయిన ఇచ్చారా అంటూ నాలుగున్నర సంవత్సరాలుగా టిడిపి పార్టీకి ఎవరు పనిచేశారు, పార్టీ కోసం సొంత వ్యాపారాలు, పనులు వదులుకున్నామన్నారు. నా పదవిని మీరు వేరే వాళ్లకు ఇవ్వడం న్యాయం, ధర్మం కాదన్నారు. మీకు కడప టిడిపి ఇన్చార్జి పదవి వస్తే కనీసం మైనార్టీ అధ్యక్షుడికి ఒక్క ఫోన్ అయిన చేశారా అని ప్రశ్నించారు. నేను టిడిపి పార్టీకి కార్యకర్తను మాత్రమే... మీ ఇంటి గుమస్తాను కాదన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ కావాలని ఏ అధికారంతో మీరు వస్తున్నారన్నారు. కార్పొ రేషన్ ఎన్నికలు జరిగిట పుడు మీరు ఎక్కడ ఉన్నారు, కనీసం కార్పొరేషన్ ఎన్నికల్లో మీరు ఒక కార్పొరేటర్‌ను అయిన నిలబెట్టి గెలిపించవచ్చు కదా, కార్పొరేషన్ ఎన్నికలు జరిగినప్పుడు అప్పుడు కనిపించలేదని ఈరోజు ఎమ్మెల్యే టిక్కెట్ కోసం మీకు కడప ప్రజలు కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు. రాజకీయాల కోసం, కడప ఎమ్మెల్యే సీటు గెలవడం కోసం, కడప ప్రజలు మీకు కనిపిస్తున్నారా..అసలు మీరు ఏ నియోజకవర్గానికి సంబంధించిన వారు, కడప టిడిపి ఇన్చార్జి మాధవి రెడ్డి తెలంగాణ ప్రాంతంకు చెందిన వారని మీరు తిరిగే వాహనాలు కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాహనాలేనన్నారు. అసలు మీ పెట్టుబడులు అన్ని ఎందుకు తెలంగాణ రాష్ట్రంలో పెట్టారన్నారు. మీకు కడప ప్రజల మీద ప్రేమ ఉంటే మీ పెట్టుబడులు మొత్తం కడపలో పెట్టవచ్చు కదా, కడపలో పెట్టుబడులు పెట్టి కడప యువకులకు ఉపాధి కల్పించవచ్చు కదా అని ప్రశ్నించారు. కేవలం కడప టిడిపి ఇన్చార్జి మాధవి రెడ్డికి టిడిపి ఎమ్మెల్యే టిక్కెట్ కావాలి, మీకు జీ హుజూర్ అని పలికితే పార్టీలో ఉంచుతారు, జీ హుజూర్ అని చెప్పకపోతే పార్టీలో నుంచి తొలగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు షేక్ బీబీ, ఖాదీరూన్, రహమాత్ బీ, తెలుగు యువత నూర్‌బాషా, ఆసిఫ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కరుణామయుడు ఏసుక్రీస్తు

విశాలాంధ్ర -రాజంపేట: ప్రేమ శాంతి, సౌభాగ్యానికి కరుణామయుడు ఏసుక్రీస్తు అని మదన గోపాలపురం ఎంపీటీసీ మధు బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మదన గోపాలపురం గ్రామ పంచాయతీలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ మధుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం విశ్వాసానికి పర్వదినం అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోని క్రైస్తవులంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు. ఈ పండుగను క్రైస్తవ సోదరులందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏసుక్రీస్తు సమస్త మానవాళిని రక్షించుటకు పరలోకము నుండి మానవ ఆకారంలో ఈ లోకానికి వచ్చారన్నారు. క్రిస్మస్ అనే మాటకు ప్రభువైన ఏసుక్రీస్తును ఆరాధించుట అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలో 19పంచాయతీ లలో క్రీస్తు జన్మదిన వేడుకల సంబరాలు అంబరాన్నాంటాయి. ఆదివారం రాత్రి నుంచి ప్రార్థన మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు.సోమవారం తెల్లవారుజామున నుంచి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఫాదర్ లు చర్చి లలో క్రీస్తు జన్మదిన విషయాలను, క్రీస్తు ఎక్కడ, ఎలా, ఎందుకు జన్మించాడు మొదలైనవి పరిశుద్ధ బైబిల్ గ్రంథము చదివి భక్తులకు వివరించారు . మనవాళి పాపాల నుండి విముక్తి చేయడానికి జన్మించి సిలువలో మనవాళి కోసం తన రక్తాన్ని చిందించారని ఫాదర్లు వాక్యాన్ని భక్తులకు బోధించారు. ప్రార్థనంతరం కేక్ కట్ చేసుకొని ఒకరికొకరు హ్యాపీ హ్యాపీ క్రిస్మస్, మెర్రి మెర్రి క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలతో క్రీస్తు జన్మ దిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని క్రైస్తవ సోదర, సోదరిమణులకు ఎంపిపి దంపతులు చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అల్లే చిన్న చెన్నారెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, వద్దిరాల సూర్య పెద్దిరాజు యాదవ్, రమణ రావు,దొడియం టీడీపీ నేత రవీంద్ర రెడ్డి క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కొండలపై అక్రమ తవ్వకాలు వెంటనే ఆపేయాలి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండలం బాలరాజు పల్లె గ్రామంలో ఇసుక రీచుల లో రోడ్డుల కోసం ఈ ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు అక్రమంగా కొండలు తవ్వి తవ్విన గ్రావెల్‌ను ఇసుక రీచుల కోసం రోడ్డు మార్గం ఏర్పాటు చేయడం ఆ విధంగా అక్రమ ఇసుకను దళారుల చేత అక్రమంగా రవాణా చేయించడం తగదని ఆ విధంగా వైసీపీ పార్టీ నాయకులు అక్రమంగా కొండ తవ్వకాలు అక్రమ ఇసుక రవాణా వంటి చర్యలు మానుకోవాలని సూచించారు ప్రభుత్వ అధికారులు కూడా ఈ కార్యకలాపాలు చూస్తూ ఎటువంటి చర్యలు తీసుకోకుండా చూస్తూ ఊరుకోవడం శోచనీయం ఒక సామాన్యుడికి ఒక ట్రాక్టర్ గ్రావెల్ కావాలన్నా ఇసుక తీసుకువెళ్లాలన్నా పలు షరతులు విధించి పలు కడిషన్‌లు పెట్టే ప్రభుత్వ అధికారులు ఈ వైసీపీ అరాచక శక్తులు చేస్తున్నటువంటి అక్రమాలపైన ఎటువంటి చర్యలు చేపట్టకపోవ డం జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అందుకనే ఈ వైసీపీ ప్రభుత్వంలో చట్టాలు బలహీనుడికి బలంగానూ, బలవం తుడికి బలహీనంగానూ పని చేస్తున్నాయని ఎద్దేవా చేశారు... దోచుకోవడం, దాచుకోవడమే పరామవధిగా సామాన్యుడిని ఈ వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని తక్షణమే ఈ అక్రమాలను ఆపాలని లేని పక్షంలో రోడ్డులెక్కి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంగిలి ఓబులేష్, గుగ్గిళ్ళ నాగార్జున, వెంకటేష్, గోపికృష్ణ, హేమంత్, ఆనంద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: క్రిస్మస్ పండుగ సందర్భం గా పట్టణం లోని వైఎంఆర్ కాలనీలోని అన్నమ్మ హాస్టల్ వద్ద గల గోల్డెన్ జూబ్లిటౌన్ సిఎస్ఐ చర్చిలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్లచే ఆశీర్వా దం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమకు, శాంతికి ప్రతీక క్రిస్మస్ అన్నారు. క్రీస్తుమార్గం ప్రపంచ మాణవాళికి అనుసరణీయమని, ఏసుక్రీస్తు అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, వైకాపా నాయకుడు స్వూకర్‌బాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- లింగాల: లింగాలలో సోమవారం మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి 99వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విలువలతో కూడిన రాజకీయాలు నేర్పిన వ్యక్తి అలాగే స్వర్ణ చతుర్భుజి కార్యక్రమం ద్వారా నాలుగు లైన్ల రహదారులను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడం ద్వారా రవాణాను సులభతరం చేయడం జరిగిందని బిజెపి నాయకులు కొనియాడారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాలలో రోడ్లు వేయడం ద్వారా రైతుల యొక్క ఉత్పత్తులు త్వరితగతిన పట్టణాలకు చేర్చే అవకాశం కలిగింది ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి రాజకీయ నాయకుల అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ తెరా మహేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజశేఖర్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులురాష్ట్ర మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ వాజ్పాయ్ పగడాల రాజశేఖర్, రామిరెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో సీఎం వైఎస్ జగన్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని బద్వేల్ రోడ్ లోని ఉదయగిరి కాలనీ ఉన్నటువంటి వైస్సార్ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్, మదీనా దస్తగిరి కుటుంబంలో జరిగే వివాహ మహోత్సవానికి సోమవారం మధ్యాహ్నం రాష్ట్రముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుండి మైదుకూరు కి హెలికాప్టర్లో ల్యాండ్ కావడం జరిగింది. మైదుకూరులోజరిగే జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్, మదీనా దస్తగిరి తన కుటుంబంలో జరిగే కుమారుడు, యూనుస్ మరియు తన ఇద్దరు కుమార్తెల పెళ్లి సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించ డం జరిగింది. మదీనా దస్తగిరి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. మది నా దస్తగిరి కుటుంబంలో జరిగిన వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరగగా ముఖ్యమంత్రి రాకతో మరింత సంతోషపురితమైన ఆనందం రెట్టింపు అయింది. భారీ బంధువుల జన సమూహాల మధ్య అద్భుతమైన వంటకాలతో బంధువులంతా విందు ఆరగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పార్లమెంట్ మైనారిటీ మంత్రివర్యులు అంజద్‌భాష, కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు మైదుకూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే, శెట్టిపల్లి రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు బంధువులు వివాహ వేడుకలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

కిడ్నీ బాధితుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర- పులివెందుల: రెండు కిడ్నీలు చెడి పోయి, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పులివెందుల పట్టణం నగరిగుట్ట కు చెందిన నంద్యాల నారాయణరెడ్డి ఆపరేషన్ ఖర్చులకోసం ఆయన భార్య పద్మావతికి ఆంధ్రప్రదేశ్ రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ 40 వేల రూపాయల చెక్కును వికలాంగుల కమ్యూనిటీ భవనం నందు జరిగిన రెడ్డి కమ్యూనిటీ సమావేశంలో అందజేశారు. అంతకుమునుపు ఆర్ సి డి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి ,జనరల్ సెక్రెటరీ ఆర్పి రెడ్డి , కోశాధికారి ఒంటెద్దు రామలింగారెడ్డి తదితరులు కిడ్నీ పేషెంట్ ఆరోగ్యం గురించి వారి భార్య పద్మావతి ద్వారా తెలుసు కొని, వారి కుటుంబాన్ని పరామర్శించి, కష్టకాలంలో గుండెనిబ్బరంతో ఉండి, ధైర్యంగా జీవించాలని, వైద్యసాయానికై రెడ్డి కుటుంబం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పద్మావతి మాట్లాడుతూ తన భర్త నంద్యాల నారాయణరెడ్డి ఆపరేషన్ ఖర్చుల కోసం, వెంటనే స్పందించి, చేయూతనిచ్చిన ఆర్ సి డి ఎస్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్సిడిఎస్ నాయకులు మాట్లాడు తూ పేద రెడ్ల విద్యా, వైద్య, ఉపాధి అవకాశాల కల్పన కొరకు తమ శాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పులివెందులకు చెందిన సప్తగిరి హోటల్ రెసిడెన్సీ అధినేత కంభం జగదీశ్వర్ రెడ్డి 5000 రూపాయలు వ్యాధిగ్రస స్తునికి ఆర్థిక సాయం అంద జేశారు. మొట్టమొదటి సారిగా రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సమావేశానికి వచ్చి, విషయం తెలిసిన వెంటనే ఆర్థిక సహాయం చేసినందుకు కంభం జగదీశ్వర్ రెడ్డిని ఆర్ సి డి ఎస్ సభ్యులు మనస్ఫూర్తిగా అభినందించారు. దాదాపు 15 రోజుల క్రితం కిడ్నీ పేషెంట్ నంద్యాల నారాయణరెడ్డి అనారోగ్యం విషయం తెలిసి పులివెందుల రెడ్డి కమ్యూనిటీ సొసైటీ సభ్యులు దాదాపు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. రెడ్డి కమ్యూనిటీ కోశాధికారి ఒంటెద్దు రామలింగారెడ్డి వ్యక్తిగతంగా 5000 రూపాయలు సహాయం అందజేశారు. కార్యక్రమంలో పులివెందుల ఆర్ సి డి ఎస్ కార్యవర్గ సభ్యులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, చప్పిడి కృష్ణారెడ్డి ముత్తుకూరు ప్రదీప్ కుమార్ రెడ్డి, ముత్తుకూరు రవీంద్రారెడ్డి , సగిలి విజయ్ కుమార్ రెడ్డి, చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, రామ ముని రెడ్డి, ఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డి, ఒంటెద్దు శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామాపురం గంగాధర్ రెడ్డి, ఉపాధి హామీ శ్రీనివాసరెడ్డి,కంభం ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని శిల్పారా మం లో సోమ వారం ఏర్పా టు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరిం చాయి. బిజినెస్ పర్వదిన పురస్కరించు కుని పరిపాలనా ధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీ భైరవేశ్వర ఎంటర్ప్రైజ్స్, రుచి రెస్టారెంట్ వారి సౌజన్యంతో స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్, కరెస్పాండెంట్ గీత చిట్టి డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో వారి చిన్నారులచే క్రిస్మస్ పాటలకు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. హెూ జింగల బేల, జింగల బేల,జింగల ఏల ధ వ్ట, సంబరాలు, మాఫీ డ్యాన్స్ క్రూ, యూదా బెత్లహేమా, విత్తనాలు మూట కట్టి, యేసే సర్వం, లింగి లింగి లింగిడి, స్వాతి రెడ్డి, ఎక్కు మామ బండి ఎక్కు మామ, నీలాకాశంలో మెరిసే, ఓ పిల్ల మౌనిక తదితర క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీమతి గీత, నృత్య శిక్షకుడు చిట్టి, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీస్తు ప్రార్ధనలో పంతగాని

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఏసుక్రీస్తు లోక రక్షకుడని తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ కొనియాడారు.సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ చర్చిలలో, ప్రార్థనా మందిరాలలో కుటుంబ సభ్యులతో మిత్రులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రైల్వేకోడూరు టోల్గేట్ వద్ద ఉన్న చర్చిలో టిడిపి బ్రదర్స్ కూని చంద్రయ్య బృందం పంతగానికి గజమాలతో స్వాగతం పలికారు.పాస్టర్ ప్రత్యేకం గా దేవుని యందు పంతగాని నరసింహప్రసాద్ ను ఆశీర్వ దించారు. పంతగాని మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన రోజు క్రైస్తవులు అత్యంత వైభవంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవడం సంతోషకరమన్నారు. పంతగాని కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. చిగురుపాటి శంకరయ్య, ప్రదీప్ కుమార్, పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాడవాడలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు పవిత్రమైన పండుగను వైభవంగా నిర్వహించారు. వాడవాడలో క్రైస్తవులంతా తమ భక్తిని చాటి బాలయేసు పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను బాలయేసు పుట్టిన రోజు సందర్భంగా కేకును కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. చర్చీలు అన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేసి బాలయేసును ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. విచారణ గురువులు ఆధ్వర్యంలో ఆర్సీఎం చర్చీని ముస్తాబు చేసి వివిధ రకాల విద్యుత్ కాంతులతో అలంకరించారు. విచారణ గురువులు రెవ: శ్యాంకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తోట్లపల్లె, మదిరెడ్డిపల్లె, జింకలనగర్‌తో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. చర్చిల్లో ప్రార్థనల్లో పాల్గొన్నారు.

నేడు బి.మఠానికి ఎంపీ రాక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: అంబేద్కర్ మహా గురుకులాన్ని మంగళవారం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధుల తో పాటు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, బ్రహ్మం గారి మఠం జడ్పీటీసీ సభ్యులు, ప్రజాప్రతి నిధులు హాజరుఅవుతారని ఎంపీపీ వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రారం భోత్సవం ఘనంగా నిర్వహిం చేందుకు ఎంపీతో పాటు, రాష్ట్ర మంత్రులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పేద విద్యార్థుల కోసం రూ. 21కోట్లతో ఈ అంబేద్కర్ మహాగురుకులాన్ని నిర్మాణం చేసి నేడు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: క్రైస్తవ సోదరులకు అతి పవిత్రమైన క్రిస్మస్ పండుగ సందర్భంగా స్వప్న పెయింటర్ యజమాని సురేష్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డిని ఆహ్వానించడంతో వారి స్వగృహంలో కేక్ కట్ చేసిన వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి. అనంతరం కుటుంబసభ్యులతో పాటు, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్లు కమాల్‌బాషా, జిలాన్, కోఆప్షన్ మెంబర్ మల్లికార్జున్ యాదవ్, రాష్ట్ర రజక సంఘం నాయకుడు కన్నీటి కాశయ్య, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థుల విజయానికి పాదయాత్ర

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి బత్యాల చెంగలరాయుడు ఈసారి భారీ మెజారిటీ తో గెలవాలని ఒంటిమిట్ట రాముల వారి సన్నిధి నుండి పెంచలకోనకు పాదయాత్రగా పయనమైన ఐటిడిపి రాజంపేట అధ్యక్షులు, బత్యాల వీరాభిమాని మోదుగుల హరిప్రసాద్, రాబోవు ఎన్నికల్లో బత్యాల గారు గెలిచాక 100 మందితో పెంచలకోనకు పాదయాత్ర చేపడతానని తెలిపిన మోదుగుల హరి, పాదయాత్రగా వెళ్తున్న హరిని మార్గమధ్యలో కలిసి నడిచిన రాజంపేట టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు, ఒంటిమిట్ట మాజీ మండల ఇంచార్జి పుత్తా రామచంద్రయ్య, ఒంటిమిట్ట మండల టిడిపి నాయకుడు ఉన్నాం కిరణ్ కుమార్, సిద్ధవటం మండల మాజీ సింగల్ విండో అధ్యక్షులు సుధా మురళి, జిల్లా ఆచార్య సంగం అధ్యక్షులు రత్నాచారి, మాధవరం టిడిపి యూత్ మామిళ్ళ మురళి, సిద్ధవటం యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద, పొట్టిటి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా :విజయమ్మ

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ నియోజకవర్గం కుంభగిరి గ్రామ పంచాయతీలోని కోనేటిపల్లి దళిత కాలనీలోని సుమారు 40 కుటుంబాలు వారు వైఎస్ఆర్పిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన పల్లె పల్లె కు రితీష్ అన్న పాదయాత్ర కార్యక్రమంలో కూడా మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీలో చేరారు అన్నారు. దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ నివాసం వద్ద కుంభగిరి గ్రామపంచాయతీలోని కోనేటి పల్లి గ్రామస్తులుతెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషమన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయం మాట్లాడుతూ అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునెడ్డి, నారాయణరెడ్డి లఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి స్వాగతం పలుకుతూ వారికి అన్నివేళలా అందుబాటులో ఉండి అండగా నిలుస్తారని హామీ ఇచ్చారు. ఈ అధికార ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని హామీలు బద్వేల్ నియోజకవర్గం లో పార్టీ గెలుపుకు దోహదపడతాయని వంద రోజుల్లో జరుగను ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసేందుకు నల్లేరుపై నడకేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఒటిఎస్ పథకం అమలు చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యాపార స్థుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ఒటిఎస్ పథకం అమలు చేయాలని ఎపి ట్యాక్స్ ప్రాక్టిషనర్స్ అండ్ కన్స లైన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ ఆడిటర్ పఠాన్ ఫరీష్ ఖాన్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కోరారు. సోమవారం జిల్లా పర్యటనలో ఉన్న సిఎంకు ఫరీఫఖాస్ వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లా డుతూ తెలంగా ణ, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ మరికొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు వ్యాపారస్తుల స్థితిగతులను పరిశీలిం చిన తరువాత ఒటిఎస్ (వన్ టైం సెటిల్మెంట్) పథకం తీసుకు వచ్చారని సిఎంకు వివరించారు. ఎపిలో ఈ పథకం అమలు చేసినట్లయితే రాష్ట్ర చరిత్రలో వ్యాపార వర్గాలకు గొప్ప సహ యం చేసిన సిఎంగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. వ్యాపారుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ఒటి ఎస్ పథకం అమలు చేయాలని కోరారు. ఈపథకం అమలు గురించి వాణిజ్యపన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజాశంకర్కు నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్యవర్గాలు, ఆడిటర్ల ద్వారా నివేదికలు తెప్పించుకుని తమకు పంపించారని గుర్తు చేశారు. సహృదంలో ఒటిఎస్ అమలు చేయాలని కోరారు.

ఘనంగా జాతీయ సుపరిపాలన దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశ ప్రజలలో జవాబుదారి తనంపై అవగాహన పెంపొందించిన మృదు స్వభావి స్థితప్రజ్ఞత కలిగిన ఋషి దేశం కోసం జీవించిన తాపసి, నిష్కలంక దేశభక్తుడు, నిరాడంబర సాధుతుల్యుడు, సంస్కరణల ఆద్యుడు, విద్వత్తువివరేణ్యు డు, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి చిరస్మరణీయులని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. కడప నగరం ఎన్జీవో కాలనీ 9వ డివిజన్‌లో వాజ్‌పేయి జయంతిని ఆదివారం బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగల శశిభూషణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కడప నగరంలోని వివిధ కూడళ్లలో నాయకులు బీజేపీ జెండాను ఆవిష్కరించి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్‌పేయి తన పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని దిశా నిర్దేశం చేశారన్నారు. గొప్పపరి పాలనా దృక్కు డిగా, దార్శనికుడిగా ఉంటూ అభివృద్ధి ప్రధా తగా పేరొందిన వాజ్‌పే యిని స్మరించు కోవాల్సి న అవసరం ప్రతి భారతయుడిపై ఉందన్నారు. దేశంలో చిరస్థాయిగా నిలబడిపోయే కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రధానమంత్రి స్వర్ణ చతుర్భుజి కార్యక్రమం ద్వారా దేశంలోని రోడ్ల స్థితిగతులను సమూలంగా మార్చివేయడం జరిగిందన్నా రు. టెలిఫోన్ రంగంలో విప్లవాత్మక మార్పులు తేవడమే కాకుండా అమెరికా లాంటి అగ్ర దేశానికి ధీటైన సమాధానం వాజ్‌పేయి చెప్పిన విధానం ప్రశంసనీయ మన్నారు. తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన వాజ్‌పేయి సేవలను స్మరించుకుంటూ సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిం చుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, మహిళా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

వెలిగల్లు గ్రామంలో పల్లెకు పోదాం - ప్రగతిని చూపిద్దాం

విశాలాంధ్ర - గాలివీడు: మండలంలోని వెలిగల్లు గ్రామం లో సోమవార ము పల్లెకు పోదాం - ప్రగతి ని చూపిద్దాం అనే స్థానిక వైసిపి విన్నూత్న కార్యక్రమాన్ని గ్రామ వైసిపి నాయకులు, వైసిపి మండల యూత్ విభాగం అధ్యర్యం లో నిర్వహించారు. ఆనంతరం గ్రామ సర్పంచ్ నసీఫ్, గ్రామ వైసీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, విశ్వనాథ రెడ్డి,యూత్ అధ్యక్ష డు వెంకట్రామ రెడ్డి, ఖలీల్ ,రమణా రెడ్డి ,నల్లబత్తిన వెంకట్రెడ్డి,మండల వైసిపి మైనార్టీ యువ నాయకులు నిజాముద్దీన్ ,పార్టీ పలు విభాగాల నాయ్కులు అందరూ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహాయ సహకారాలతో వైఎస్సార్ వెలిగల్లు కాలనీలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గ్రామ సచివాలయం, ఆర్బికే,హెల్త్ క్లినిక్ , ప్రతి వీధి తారు రోడ్లు, సి సి రోడ్లు, కమ్యూ నిటీ భవనాలు, మినరల్ ఆర్ వో వాటర్ ప్లాంట్ లు సోలార్ వీధి లైట్లు తదితర అభివృద్ధి పనుల ను నాలుగున్నర ఏళ్లలో గ్రామం లో సాధించిన ప్రగతిని వివరించారు. వార్డులో గృహ సారధులతో కలిసి పలు ఇళ్లకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. చంద్రబాబు ప్రభుత్వానికి సీఎం జగన్ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు స్వయంగా తెలియజేశారు. వైఎస్ జగన్ అధికారం చేపట్టాక రూపాయి అవినీతికి తావులేకుండా పథకాలను అందిస్తున్నార ని తెలిపారు.అభివృద్ధి నీ చూసి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా శ్రీకాంత్ రెడ్డి నీ,మరోసారి ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ కార్యకర్తలు, మండల వైసిపి యూత్ విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి వీరారెడ్డి వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-బద్వేలు: సోమవారం దివంగత మం త్రి బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఆయన కుమార్తె బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ, డాక్టర్ కొండ్రెడ్డి రవికుమార్ రెడ్డి దేశం పార్టీయువనేత రితీష్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ బి.వి.ఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఉన్న వీరారెడ్డి ఘాటులో ఆయన సమాధి వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వీరారెడ్డి అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీ యువ నేత రితిష్ రెడ్డి లీల క్రైవల్లారెడ్డి నెల్లూరు జిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారా యణ రెడ్డి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రవీణ్ కుమార్ రెడ్డి కడప నియోజకవర్గ అభ్యర్థి అమీర్ బాబుకమలాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా నరసింహారెడ్డి బద్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న జమ్మలమడుగు నియోజకవర్గ భూపేష్ రెడ్డిమాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు కడప పార్లమెంట్ అధ్యక్షుడు లింగారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాజీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డెంవెంకట సుబ్బా రెడ్డి ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్య నారాయణ రెడ్డి అరవ శ్రీనివాసులు రెడ్డి తదితరులు వీరారెడ్డికి నివాళు లర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమా లు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్రెడ్డి రవి కుమార్ రెడ్డి కడ్డీల రమణారెడ్డిఅట్లూరుమండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునెడ్డి బోవిల.నందగోపాల్ రెడ్డి బోవిల. అమర్నాథరెడ్డి జడ్పిటిసి కలువాయి జయరామిరెడ్డి కాంట్రాక్ట్ ప్రసాద్ రెడ్డి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ఝాన్సీ మిత్తికాయల రమణ సునీత బిగ్ బాస్ జహంగీర్ భాష నాగభూషణం రాంబాబు నరసింహానాయుడు 23 వ వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి గాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి కెవి సుబ్బారెడ్డి శివయ్య స్వామి బైనపల్లి ఎక్స్ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి ఓ బోవిల్ల.నరసింహారెడ్డి బొవిల.నర్సారెడ్డి బో విల్ల. జై కృష్ణారెడ్డి కాకి రిషికేశవ బొవిల.సుధాకర్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల నాయకులు కార్యకర్తలు దివంగత వీరారెడ్డి అభిమానులు పాల్గొన్నారు

పేదలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం పాతరాయచోటిలో వెలసి ఉన్న శ్రీ అగస్త్యేశ్వర ఆలయ ధర్మకర్త, విశ్రాంత పీఈటీ మాస్టర్ మండ్ల భక్తవత్సలం సోమవారం పేద మహిళలకు వృద్ధులకు చీరలు వితరణ చేశారు. ఆయన భార్య మండ్ల రమాదేవి 68వ జయంతి సందర్భం గా పేదలకు చేయూత కార్యక్రమాలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఉన్నంతలో కొంత ఎప్పుడు ఇతరులకు సహాయం చేయాలన్న స్వభావాన్ని ధనికులు అలవరచు కోవాల న్నారు. ఈ సందర్భంగా సుమారు 220 మంది మహిళలకు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సలం కుటుంబీకులు రెడ్డిరూపేష్, పావని, దాతృత్ జోష్టిత, శ్రావ్య, ఈశ్వరయ్య, మంజునాథ్ పాల్గొన్నారు.

వైవీయూ నిధుల విడుదలకు ముఖ్యమంత్రికి వినతి

సీఎంను కలిసిన వైవీయూ వీసీ రిజిస్ట్రార్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం అభివృద్ధి పనులకు నిధులు విడుదలయ్యేలా చూడాలని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బ య్యలు కలిసి కోరారు. రాయచోటిలో వైవీయూ అనుబంధ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ స్థాపనకు రూ.110 కోట్ల నిధులు విడుదల చేస్తే వెంటనే పనులు ప్రారంభిస్తామని అభ్యర్థించారు. అలానే వైవీయూలో అసంపూర్తిగా ఉన్న పరిపాలన భవనం, సమావేశ మందిరం, కామర్స్ భవనం, ప్రహరి తదితర నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు రూ.60 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యలు తెలిపారు.

ఆశా వర్కర్ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : మరొకరితో మాట్లా డుతోందని కుటుంబీకులు మందలిం చడం తో నిద్ర మాత్రలు మింగి ఓ ఆశా వర్కర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల వివరాల మేరకు.. రామసముద్రం మండలం లోని బోయవీధిలో ఉంటున్న హారిక (22) ఆశావర్కర్గా పనిచేస్తోంది. గత కొంత కాలం గా మరొకరితో మాట్లాడుతోం దని కుటుంబీ కులు మందలించడంతో తీవ్ర మనస్తాపం చెందింది. జీవితం పై విరక్తి చెంది సోమవా రం ఇంట్లో ఉన్న నిద్రమాత్ర లు మింగింది. కుటుంబీకులు గమనించి ఆమెను చికిత్స కోసం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించ డంతో ప్రాణా పాయం తప్పి కోలుకుంటోం ది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారం

నేడు మీ ఇంటి వద్దకే నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: నేడు మీఇంటి వద్దకే నల్లారి కిషోర్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారం చేయనున్నారని పీలేరు మండల టీడీపీ అధ్యక్షులు వి. శ్రీ కాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పీలేరు టౌన్ మదనపల్లి రోడ్డు టర్నింగ్ దగ్గర నుండి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు టిడిపి శ్రేణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అండర్పాస్ ఏర్పాటు కొరకు ఎంపీకి వినతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని ఎల్ బి ఎస్ రోడ్డులో రోడ్ల విస్తరణలో భాగంగా ఆర్ ఓ ఆర్‌ఓబి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎల్బీఎస్ రోడ్డు అజంత టాకీస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో ఆర్‌ఓబి పక్కన అండర్ ప్రాస్ ఏర్పాటు చేయాలని ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి ప్రముఖ వైద్యులు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ అధ్యక్షులు మల్లికార్జున వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ పీలేరు పట్టణంలో ఆర్‌ఓబి పనులు జరుగుతున్న సందర్భంగా చిత్తూరు రోడ్డులో ఆర్‌ఓబి పక్కన అండర్పాస్ ఏర్పాటు చేయడం వలన ఆ చుట్టు ప్రాంతాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా కలుగుతుందని పేర్కొన్నారు అలాగే మదనపల్లి రోడ్డు మదనపల్లి రోడ్డులో ఏర్పాటు చేయనున్న ఆర్‌ఓబి కి అండర్పాస్ ఏర్పాటు చేయకపోవడం వలన రైల్వే గేటుకు తూర్పు వైపు ఉన్న ప్రజలకు ఎంతో అసౌకర్యం కలుగుతుందని ఇక్కడ నివసించు వేలాది మంది వారికి కూడా అసౌకర్యంగా ఉంటుందని అంతేకాకుండా రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని ఎంపీకి వివరించారు ఆ మదనపల్లె రోడ్డు ఆర్‌ఓబి కి కూడా అండర్పాస్ ఏర్పాటు చేసిన ఎడల ప్రజలకు పీలేరు బస్టాండు మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు ఇందుకు ఇందుకు ఎంపీ సానుకూలంగా స్పందించి ఎన్ హెచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

అంగన్వాడి కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

టిడిపి నేత జయచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-బి.కొత్తకోట: రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి నేత,ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఆయన సోమవారం బి.కొత్తకోట పట్టణం లో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్ల సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు విధులు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులను నెలకొన్నాయని వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం మానుకుని వారి న్యాయమైన డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అంగనవాడి వర్కర్ల డిమాండ్లను స్పందించకపోవడం వల్లే రోడ్డుపైకి వచ్చారని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆంజనేయ రెడ్డి, మస్తాన్ రెడ్డి శంకర్ రెడ్డి, పట్టా చంద్రమోహన్ రెడ్డి, భాస్కర్ శంకర పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెక్షన్ ఇంచార్జీ పై చర్యలు ఎక్కడ

ఆర్టీసీ అధికారులను ప్రశ్నించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి: డిసెంబర్ 1వ తేదీన మదనపల్లి 2 డిపో నుంచి మదనపల్లి నుంచి శబరిమలైకు బయలుదేరి 8వ తేదీన బస్సులు వచ్చాయని 8వ తేదీనే ఆర్టీసీ కి జమ చేయాల్సిన డబ్బులు 13 రోజులు ఆలస్యంగా జమ చేయడం పట్ల అంతర్యం ఏమిటో ఆలస్యంగా జమ చేసిన వారిపై, అందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెక్షన్ ఇంచార్జీ పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్టీసీ జిల్లా స్థాయి అధికారులను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెక్షన్ ఇంచార్జీ పై ఎందుకు చర్యలు తీసుకోలేదో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లా స్థాయి అధికారులు స్పందించి మందలించేవరకు స్థానిక 2వ డిపో అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెక్షన్ ఇన్చార్జి పై తగు చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణకు ప్రభుత్వం కృషి చేయాలి

విశాలాంధ్ర-పీలేరు:-దాదాపు 14 రోజులుగా రాష్ట్ర వ్యాపితంగా అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మె చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం లో స్పందన లేదని చెప్పిన హామీని అమలు చేయమంటే డబ్బులు లేవని ఇప్పుడు సమయం కాదని తప్పుకుంటున్నారని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సుహాసిని, రూపారాణి,సరళ శారద తెలిపారు.సోమవారం 14వ రోజు పీలేరు ఐసిడిఎస్ పీలేరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద పీలేరు,కలకడ, కెవి పల్లి మండలం అంగన్వాడీలు సమ్మె కొనసాగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి ఆనాడు చెప్పిన హామీ అమలు చేయాలని నాలుగున్నర సంవత్సరాలుగా ఆందోళనలు చేపట్టినా పట్టించుకోవడం లేదని,సమ్మె నోటీసు నెల రోజుల ముందు అధికారులకు తెలియజేసినా ప్రభుత్వం లో చలనం లేదన్నారునేటికీ 14 రోజులు కావస్తున్నా సమస్యలు పరిష్కారించి సమ్మె విరమణ కు కృషి చేయాల్సింది పోయి ఇప్పుడు సమయం కాదని, ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కుంటుసాకులు చెపుతూ హామీ నుంచి ప్రభుత్వం తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారురోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్ విడుదల చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి: ఎన్నో సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, గత ప్రభుత్వాలు నేడు పాలకులు సంక్షేమ బోర్డు నిధులు ఇతర అవసరాలకు వాడుకున్న 12 వందల కోట్ల రూపాయలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించి నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీం భాష డిమాండ్ చేశారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నిమ్మనపల్లి మండల సమావేశం రామచంద్ర, చాన్ భాషా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ, సలీం భాష మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి. క్లెయిమ్ లను వెంటనే విడుదల చేయాలని . గృహ నిర్మాణ రా మెటీరియల్ ధరలు ఆకాశాన్నంటాయి. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1996 చట్టాన్ని గౌరవించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలని లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులను ఏకం చేసి ప్రభుత్వం మెడలు వంచి సంక్షేమ బోర్డు కాపాడు కుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డి, నిమ్మనపల్లి మండల నాయకులు రామచంద్ర, చాన్ భాషా, శ్రీరాములు, వెంకటరమణ, పెయింటర్ రాజు,శివ, తదితరులు పాల్గొన్నారు

మనుస్మృతిలోని శ్లోకాల ప్రతులను తగలబెట్టిన వీసీకే నేతలు

విశాలాంధ్ర-మదనపల్లి: భారతదేశం లోని మెజార్టీ ప్రజలకు సూద్రులని ముద్రవేసి తీవ్రంగా అవమానిం చడంతోపాటు వారికి విద్య, ఆస్తి హక్కులు నిరాకరించిన మనుస్మృతిలోని పలు శ్లోకాలను వీసీకే మరియు బాస్ నేతలు తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. మనుస్మృతి దహన దినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక బాస్ కార్యాలయం వద్ద వీసీకే మరియు బాస్ ప్రతినిధులు మనుస్మృతి దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్ర మంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్ తోపాటు బాస్ నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, గిన్నెల మనోహర్ రెడ్డి, బురుజు రెడ్డిప్రసాద్, భార్గవ్, సీహెచ్ రవి, నరేంద్ర పాల్గొన్నారు.

పీలేరులో..

పీలేరు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మానవహక్కులను మసి చేసిన మనుస్మృతి ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో - కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, ముస్లిమ్ జెఏసి నాయకులు పఠాన్ మౌలా,బి.సి.హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఎద్దుల మహేష్ యాదవ్,యం. ఎస్.పి.పీలేరు నియోజకవర్గ ఇంచార్జి గండికోట వెంకటేష్,లు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో ముస్లిమ్ జెఏసి నాయకులు షేక్ అమీరుల్లా, మేముసైతం సమాజం కోసం వ్యవస్థాపకులు షేక్ షాహిన్షా బి.యస్.పి.పీలేరు నియోజకవర్గ ఇంచార్జి చీకటిపల్లి ఎర్రప్ప, మాల మహానాడు సీనియర్ నాయకులు కె గట్టప్ప,బాస్ జిల్లా నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య, జాతీయ అంబేద్కర్ సేవా సంఘం పీలేరు మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున, జిల్లా అధికార ప్రతినిధి మచ్చా రెడ్డయ్య,యం. ఆర్.పి.యస్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు,చరణ్కుమార్,రాజేష్,ప్రణీత్, బి.సి.నాయకులు చింతగింజల అశోక్ కుమార్,మస్తాన్ వల్లి,మాలమహానాడు పీలేరు మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్, కార్యవర్గ సభ్యులు గుర్రం లోకనాథం,గుండ్లూరు నాగేంద్ర, కుడితి మహేష్, పాల్గొన్నారు.

ప్రజా రంజక కాదు ప్రజా కంటక ప్రభుత్వం

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రజా రంజాక ప్రభుత్వమని చెప్పుకునే వైకాప ప్రభుత్వం ప్రజా కంటక ప్రభుత్వమని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత మదనపల్లె జనసేన పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ రామ రామాంజనేయులు ఆరోపించారు సోమవారం మండల కేంద్రమైన రామసముద్రం ఆంజనేయస్వామి కాలనీలో ఇంటింటికి తిరిగి జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాచరణ గురించి ప్రజలకు వివరించారు జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చే సంక్షేమ పథకాలను తెలియపరిచారు రామస ముద్రం మండలం వ్యవసాయంపై ఆధారపడి ఉందని అయితే ఎన్నికలకు ముందు నాయకులు ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటికీ అమలు చేయక పోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు ప్రజలు తెలుగు దేశం జనసేన ప్రభుత్వాన్ని తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి శ్రీకాంత్ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు

రోడ్డుకు అడ్డంగా కాలువ తవ్వేశారు

విశాలాంధ్ర-మదనపల్లి : రోడ్డు లేకుండా కాలువ తవ్వడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని మదనపల్లి రోజా ప్లాట్స్ ప్రజలు ఆరోపించారు. మదనపల్లె రోజా ప్లాట్స్లు చెందిన ఓ వ్యక్తి సోమ వారం అక్కడి కాలనీ వాసులతో గొడవపడ్డాడు. రోడ్డుకు అడ్డంగా కాలువ తవ్వేశాడు. దీంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడిందని కాలనీలోని మహేష్, చలపతి, సుభద్ర వాపోయారు. అనంతరం మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదు చేసి దారి సమస్యకు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

టెంపో డ్రైవర్‌పై దాడి

విశాలాంధ్ర-మదనపల్లి : టెంపో డ్రైవర్ పై దాడి జరిగిన సంఘటన సోమవారం కురబలకోట మండలంలో జరిగింది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మండలంలోని ముద్దిరెడ్డి గారిపల్లికి చెందిన టెంపో డ్రైవర్ ద్వారకానాథ్ రెడ్డి(28) అదే గ్రామంలోని ఓ రైతు వడ్లను రైస్ మిల్లుకు తరలించేందుకు రోడ్డుపై టెంపో నిలిపాడు. వడ్లు టెంపోలో భర్తీ చేస్తుండగా దారి వదలలేదని ఆగ్రహించిన నాగార్జున ఇసుప రాడ్డుతో ద్వారకనాథరెడ్డిపై దాడి చేశాడు. ఎదురు దాడిలో నాగార్జున సైతం స్వల్పంగా భయ పడ్డారు. తీవ్రంగా గాయపడిన ద్వారకనాథ్ రెడ్డిని చికిత్సల కోసం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

వినియోగదారుల మన్ననలను పొందాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నాణ్యమైన సేవలుతో వినియోగదారుల మన్ననలను పొందాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని జిల్లా కలెక్టరేట్ కు ఎదురుగా బండపల్లె మాజీ ఎంపిటిసి రమణ కుమారుడు ఆంజనేయులు చే నూతనంగా ఏర్పాటు చేసిన మేఘన కేఫ్ ప్రారంభంలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రుచి,శుచి లు పాటించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి, జనార్ధన రెడ్డి,రామచంద్ర, రామ్మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, రెడ్డి బాబు రెడ్డి, రెడ్డెయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

చర్చి ఫాదర్‌కి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణం కొత్తపేట చర్చివీధి పెంతుకోస్తూ చర్చి ఫాదర్ విజయ్ గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి క్రిస్మస్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు ఫాదర్ విజయ్‌కి శాలువ కప్పి సన్మానం చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి రాయచోటి నియోజకవర్గ క్రిస్టియన్ సోదర ,సోదరీమణులు అందరికీ సుగవాసి ప్రసాద్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ విజయ్ గారు,రాజు,విశ్వ,భార్గవ్,లోకేష్, టీఎన్ఎస్ఎఫ్ శివ, శరత్, బడిశెట్టి రవి, మందపాటి కిషోర్, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువగలం వాలంటీర్లకు సన్మానం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: రాయచోటి పట్టణంలోని ప్రసాద్ థియేటర్ దగ్గర ఉన్న తమ కార్యాలయం నందు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన యువ గళం వాలంటర్లును బాలసుబ్రమణ్యం ఆదివారం పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగువాసి బాలసుబ్రహ్మణ్యం నివాసంలో రాయచోటి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన యువగళం వాలంటీర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువకుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన అన్నారు. ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అందుకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సంపూర్ణ మద్దతు ప్రకటిం చారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మహిళా కార్యకర్తలు ఎక్కడికక్కడ అంగన్వాడీల సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొనాలని మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 14 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె నిర్వహిస్తా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం దారుణం అన్నారు గతంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు నేను అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచుతా మన హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాల కాలం పూర్తవుతున్న పెంచకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలన్నీ పెరుగుతున్న ధరలకు కనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ బెనిఫిట్స్ పెంచాలని సౌకర్యం కల్పించాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కార సాధన కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రత్యక్షంగా పాల్గొంటుందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి అరుణ నియోజకవర్గ నాయకురాలు సుబ్బమ్మ సనా ఆదెమ్మ పాల్గొన్నారు

చేతివృత్తుల రుణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద చేతివృత్తుల వారికి రుణాల సౌకర్యం కొరకు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు వేపన శివప్రసాద్ తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి జయంతి సందర్భం గా విజయవాడలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విజయవాడలో పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై చర్చించినట్లు తెలిపారు. మండలానికి 300 చొప్పున నియోజకవర్గానికి మూడు వేల దరఖాస్తులు వచ్చేలా చూడాలన్నారు .గ్రామీణ ప్రాంతాలలో చేతువృత్తుల వారికి అవగాహన కల్పించి దరఖాస్తు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తపై ఉందన్నారు . కుమ్మరి, వడ్రంగి ,కంసలి ,చెప్పులు కుట్టేవారు తదితర 18 కులాల వాళ్లు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో దేశంలో పేదవారు ఉండకూడదని సదుద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు . ఎటువంటి షూరిటీ లేకుండా ప్రతి ఒక్కరికి మొదటి విడత గా లక్ష రూపాయలు 18 నెలలో 5% వడ్డీతో కడితే రెండో విడత రెండు లక్షల రూపాయలు 30 నెల టైం లో 5% వడ్డీతో చెల్లించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి పేద కుటుంబం లో ఒకరు ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఉజ్వల్ యోజన పథకం కింద గతంలో గ్యాస్ తీసుకోనని వాళ్లకి ఉచితంగా కనెక్షన్ తో పాటు సంవత్సరానికి నాలుగు సిలిండర్లు సబ్సిడీ కింద ఒక్కోటి 600 రూపాయలకే ఇవ్వనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ రాజా యాదవ్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మక్కినేని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం చిన్న చౌక్ లో బైబిల్ మిషన్ చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా క్రైస్తవ లోకం అత్యంత ఘనంగా సోమవారం నిర్వహించారని రేవరండం పాస్టర్ సంతోష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ రోజున ఏసుక్రీస్తు పుట్టినరోజున చర్చిలలో ప్రార్థనా మందిరాలలో ఆయా సంస్థల బిషప్‌లు, పాస్టర్లు, సంఘ కాపరులు, గురువులు క్రీస్తు పుట్టుక గురించి, ఆయన త్యాగాల ద్వారా చేసిన మార్గదర్శనం గురించి తెలిపారు. ఆయన తన జీవితం ద్వారా లోకానికి అందించిన సందేశాన్ని వివరించారు. క్రీస్తు ఆర్తులు, దీనుల కోసం తన జీవితాన్ని అర్పించారని తెలియజేశారు. ఏసుక్రీస్తు కాపుల కోసం పుట్టాడని పలు చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాపుల కోసం క్రీస్తు బలిదానాన్ని వివరిస్తూ ఆయన శరీరాన్ని పాపుల రక్షణ కోసం అర్పించినందుకు గుర్తుగా రొట్టె రక్తార్పణగా ద్రాక్ష రసాలను భక్తులకు అందజేశారు. లోకాన్ని సుఖశాం తులతో ఉంచేందుకే దైవ కుమారుడు మానవుడిగా ఈ లోకంలో అవతరించారని వివరించారు. కడప నగరంలోని సీఎస్ఐ, క్రైస్ట్, ఆరోగ్యమాత, కాంగ్రిగేషనల్ చర్చిలతో పాటు నగరంలోని అన్ని చర్చిలు, మందిరాలలో కూడా ఉదయం నుంచి 10 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలకు పెద్ద సంఖ్యలో జనం రావడంతో నిర్వాహకులు ఆరుబయట పెద్ద ఎత్తున పందిళ్లు వేసి వారు దైవ సందేశం వినేందుకు సౌకర్యం కల్పించారు. ప్రార్థనలనంతరం విశ్వాసులు ఒకరినొకరు సంతోషంగా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలు క్రైస్తవ స్వచ్ఛంద సంస్థలు పేదలకు అన్నదానం చేశాయి. అనాథ శరణాలయాలు, వికలాంగ బాలల సంస్థల్లో పండ్లు, బ్రెడ్లు, దుస్తులు అందజేశారు.

తాతయ్యకు చెన్నైలో సన్మానం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : స్వాభిమాన ఉద్యమకారులు, మూఢనమ్మకాల నిర్మూలన యోధులు, సంఘ సంస్కర్త పెరియార్ ఇ.వి రామస్వామి నాయకర్ 50వ వర్ధంతి సంధర్భంగా చెన్నైలో జరుగుతున్న వేడుకల్లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరియార్ కుమారులు వీరమణి (92) తో పాటు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఫౌండర్ బైరి నరేష్‌తో కలిసి ర్యాలీలో ఆయన వెంట అడుగులో అడుగేస్తు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం "బాస్" రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్యని నిండు సభలో దుశ్శాలువతో పెరియార్ కుమారుడు వీరమళ్ళు సన్మానించారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: క్రీస్తు బోధనలు అనుసరణీయమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని గుణ్ణికుంట్ల క్రాస్ రోడ్డునందున్న హెబ్రోనా చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఎంఎల్ఏ చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ని ఘనంగా సత్కరించి పవిత్రమైన గ్రంథం బైబిల్ ను అందించారు .ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సంతోషాలుకు ప్రతీక క్రిస్మస్ అని పేర్కొన్నారు.నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలును తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, నోవాదాస్, బర్న దాస్, మోషేడేవిడ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో సుపరి పాలన దినోత్సవం



విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదిన సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలు జపించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మాతృభూమి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, దేశ అభివృద్ధికి బాటలు పరచి, ప్రపంచానికి భారత్ శక్తిని తెలియజేసిన మనందరి ప్రియతమ నాయకులు, మార్గదర్శకులు, మాజీ ప్రధానమంత్రి వర్యులు, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అన్నారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి తన జీవితం మొత్తం దేశానికి పార్టీకి అంకితం చేసిన గొప్ప వ్యక్తి కవి రచయిత మంచి పరిపాలన అధ్యక్షుడు గా ఈ దేశానికి సేవలందించిన మహోన్నత వ్యక్తి వారు జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. వారి జన్మదిన పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, కిసాన్ మోర్చా పూర్వ జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జికె నాగరాజు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్, మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పి సూర్యచంద్ర, బిజెపి నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవులకు అండ ఎర్రజెండా

సిపిఐ జెండా ఆవిష్కరణలో నగర కార్యదర్శి యన్.వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : స్వాతంత్రోద్యమ చరిత్ర కలిగి త్యాగాలతో పునీతనమైన సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. సోమవారం 11 వ డివిజన్ మృత్యుంజయకుంట వద్ద సిపిఐ జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటశివ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించి స్వాతంత్ర్య ఉద్యమంలో నిర్బంధాలు అనుభవించి అనేక త్యాగాలు చేసిందని, తెల్లదొరలు ఆనాటి పోరాటంలో కమ్యూనిస్టులపై పెషావర్, మీరట్ లాంటి కుట్ర కేసులను పెట్టి ద్వీపాంతర, జైలు శిక్షలు వేశారు. అనేక పోరాటాల ద్వారా వచ్చిన స్వాతంత్ర్యం అనంతరం దేశంలో సమ సమాజ నిర్మాణ స్థాపన కోసం కూడు గూడు నీడలేని నిరుపేదల అభ్యున్నతి కోసం కార్మికుల కర్షకుల హక్కుల కోసం దేశంలో కుల మతాలకు అతీతంగా మత సామరస్యాన్ని కాపాడాలని దళిత బలహీన మైనారిటీ వర్గాల రక్షణ కోసం పోరాడిందన్నారు. భూస్వామ్య పెత్తందారి విధానాలకు జమీందార్, జాగీర్ దారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు సాగుభూమి, నివాస స్థలం కోసం, వీరోచిత పోరాటాలు చేసి లక్షలాది ఎకరాల భూములు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ విభజన హామీలలో ప్రధానమైన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, దేశంలో విపరీతంగా పెరిగిపోయిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు, సామాన్యుడు వాడుకునే సరుకుల అధిక ధరలు తగ్గించాలని పోరాడిందన్నారు, రాష్ట్రంలో రాజధాని అమ రావతికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోడీ మట్టి,నీళ్లతో సరిపెట్టడం, మూడు రాజధా నుల పేరిట జగన్మోహన్ రెడ్డి నాటకాలు ఆడడం, అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై రాష్ట్ర ప్రజలు, ఛీ కొడుతున్నారని రాజధాని అమరావతి కై రైతులు నాలుగు సంవత్సరాలుగా రోడ్డున పడి సుదీర్ఘ పోరాటం చేస్తున్నారని. రాష్ట్రంలో వామపక్షాలు కాంగ్రెస్ మినహాయిస్తే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు నేతలు బిజెపి నరేంద్ర మోడీకి వత్తాసు పలుకుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని, పార్లమెంటులో అనేక ప్రజా వ్యతిరేక బిల్లులకు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. 2024 ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కడప సమగ్ర అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం తగు నిధులు కేటాయించకుండా మొండికేస్తున్నదని మండిపడ్డారు. 11వ డివిజన్ సిపిఐ నాయకురాలు వడ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టక్కోలి మనోహర్ రెడ్డి,సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, చైతన్య,వరలక్ష్మి, భాగ్యమ్మ, పెంచలమ్మ, జయలక్ష్మి, సావిత్రి, గంగమ్మ, మణెమ్మ, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి: చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: ప్రపంచ మానవాళికి శాంతి,స్వేచ్ఛ,ప్రేమ,దయా మార్గాలను చూపిన ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని సోమవారం క్రిస్మస్ పర్వదినాన పట్టణ శివారులోని భవాని నగర్ చర్చి నందు క్రిస్మస్ వేడుకల్లో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండగలు జరుపు కుంటారని ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని తన బోధనల ద్వారా ప్రపంచ మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని తెలియజేశా రు. అంతేకాకుండా నిస్సహాయులపై కరుణ,సాటివారిపై ప్రేమ,క్షమ, సహనం,దాతృత్వం,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి ఏసుప్రభువు అందించిన మహోన్నత సందేశాలని జగన్ మోహన్ రాజు తెలిపారు.

ప్రేమతత్వమే క్రీస్తు సందేశం

విశాలాంధ్ర-గాలివీడు: ప్రేమ తత్వమే క్రీస్తు సందేశమని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమ వారం గేటు వద్ద గల చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన ల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళి ప్రేమ,దయ, కరుణతో కూడిన జీవితం గడిపేలా ఆదర్శ మార్గమును చూపిన కరుణా మయుడు యేసుక్రీస్తు అని అన్నారు. బస్టాండ్ వద్ద గల కర్మెలు చర్చిలో యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాస్టర్ తిమోతి రెడ్డి ప్రసంగిస్తూ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అని సర్వలో కానికి క్రీస్తు ద్వారా వెలుగు వచ్చిందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి,జయన్న, భాస్కర్, విశ్వాసులు పాల్గొన్నారు.

శంకర్నాథ్ ఆలయంలో చోరీ

ఉండి పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లి మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన రాగిమానుబిడికి గుట్టపై వెలసి ఉన్న శంకరనాద్ ఆలయంలో ఆలయం బీగాలు పగలగొట్టి ఉండి చోరీ చేసి అందులో ఉన్న నగదును దుండగులు తీసుకెళ్లినట్లు ఆలయ చైర్మన్ నగేష్ తెలిపారు. సోమ వారం ఉదయం అభిషేకం చేసేం దుకు అర్చకులు గుడి దగ్గరికి రావడంతో బీగాలు పగల గొట్టారని గమనించి ఆలయ చైర్మన్ నగేష్ కు తెలియ జేయడంతో ఆయన స్థానికులతో చోరీ జరిగిన ఆలయం చుట్టుపక్కల పరిశీలిం చడంతో ఉండి తోటలో ఉందని గుర్తించారు ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయ బీగాలను పగలగొట్టి గర్భగుడిలో ఉన్న ఉండిని ఎత్తుకెళ్లి గుడి సమీపంలోని మామిడి తోటలో పగలగొట్టి దోచుకున్నారని తెలిపారు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందజేయడంతో సుండుపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి చోరీ జరిగిన ఆలయ పరిసరాలను పరిశీలించారు గుడి దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని వారికి సూచించారు చోరీ జరిగిన ప్రాంతంలో పర్యటించి విచారణ చేపడతామని ఆయన సూచించినట్లు తెలిపారు.

గ్రానైట్ తవ్వకాల లీజును రద్దు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లె మండలం వీరమనేని పాలెం గ్రామపంచాయతీ నల్లమేకల పల్లె నందు మిస్సెస్ ఎస్ఎస్ గ్రానైట్ వారి కవ్వకాలను లీజును రద్దుచేసి రైతుల ప్రాణాలను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ రైతులు తో కలిసి లీజు కేటాయించిన ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. గ్రామసభ ఆమోదం లేకుండానే మైనింగ్ శాఖ వారు ఏ విధంగా మైనింగ్ తవ్వకాలకు లీజు అనుమతులు ఇస్తారని ప్రజల అభిప్రా యం సేకరించకుండానే ఇష్టానుసారంగా లీజుకు కేటాయించిన అధికారులను పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పచ్చని పంట పొలాలు వేసుకున్న పక్కనే మైనింగ్ కార్యకలాపాలు చేయడంతో వచ్చేటువంటి దుమ్ము దూళి తో పంటలు పండక రైతులు ఇబ్బంది పడు తున్నారని బలమైన శబ్దాల తో బాం బులు పేల్చడంతో ఆ ప్రాం తంలో ఉండేటు వంటి ఇం ళ్లన్నీ అదిరిపోయి చీలిపోతు న్నాయని ఇంటిలోని సామాన్లు కూడా పడిపోతున్నాయని ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్రంగా భయభ్రాంతులకు గురి అవుతున్నారని వెంటనే లీజును రద్దు చేసి రైతన్న ఆదు కోవాలని డిమాండ్ చేశారు. అలా బలమైన శబ్దాలు అవు ట్లు పెట్టడంతో ఆ ప్రాంతంలోని బోరులు బావులు అన్ని ఊడిపోతున్నాయని శబ్ద కాలుష్యం వాయు కాలు ష్యంతో ఆ ప్రాంతాలలో ఉండేటువంటి పశువులు సైతం అనారోగ్యం పాలై ఇబ్బందులు పడుతున్నా యని ప్రజలకు అసౌకర్యంగా ఉండేటువంటి లీజును తక్షణమే రద్దు చేయక పోతే ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

నూతన దంపతులకు జగన్ ఆశీస్సులు

విశాలాంధ్ర-పులివెందుల:పట్టణంలోని ఉలిమెల్ల రోడ్డు గాయత్రి కాలనీలో నివాసం ఉంటున్న రామిరెడ్డి రవీంద్రా రెడ్డి. రాణిల కుమారుడు జయ మంజ రేకర్ రెడ్డి రేణుకా రెడ్డిల వివాహం ఈనెల 21 తేదీన విజయ గార్డెన్లో జరిగింది. వివాహ వేడుకలో నూతన వధూవరులను సోమవారం రామిరెడ్డి రవీంద్రారెడ్డి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వ దించారు. అలాగే ఆయనతోపాటు కడప ఎంపీ వయసు అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి రాష్ట్ర మంత్రులు తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు

ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ 99జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీ లోని మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అందరికి పండ్లు పంపిణీ, అన్నదానం చేశారు అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ మాట్లాడు తూ వాజ్ పాయి గారు ప్రధానిగా ఉన్న సమయంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటాక్ నుండి కటక్ వరకు స్వర్ణచతుర్భుజి ఆకారంలో అతిపెద్ద జాతీయ రహదారులు నిర్మించారని అన్నారు.అలాగే మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రహదారులు నిర్మించడం జరిగింది అంతే కాకుండా పోక్రాన్ లో అను పరీక్షలు విజయవంతంగా నిర్వహించి ప్రపంచ దేశాలకు భారతదేశ శక్తి సామర్థ్యాలను తెలియజేసారన్నారు బీజేపీ పార్టీ మూల సిద్ధాంతమైన అంత్యోదయ స్ఫూర్తితో సమాజంలో ని చిట్ట చివరి పౌరునికి అభివృద్ధి ఫలాలు అందాలని,అవినీతిరహిత పాలన అందించారని అన్నారు , వాజ్ పాయి గారి స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశాన్ని అభివృద్ధి చెందిన అగ్రదేశాల సరసన నిలుపుతూ,భారత దేశాన్ని విశ్వగురువు గా మారుస్తున్న కృషీవలుడు అలుపెరుగని శ్రామికుడు మోడీ అన్నారు, ప్రధానిగా భాధ్యతలు స్వీకరించిన తరువాత దేశంలో దశాబ్దాల కాలంగా ఉన్న ఎన్నో సమస్యలను సామరస్యంగా పరిష్కరించటం జరిగిందని భారత ప్రభుత్వం వాజ్ పాయ్ గారి జయంతి ని సూపరిపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నదని తెలిపారు . ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఎన్ సునీల్ కుమార్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రసాద్ రెడ్డి దొంతు సుమన్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మునగల చంద్ర , పద్మా రవి తేజ,మాధవ ,జగదీష్, నాగేం ద్ర, ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ ప్రధాని కావాలని ప్రత్యేక పూజలు: కాంగ్రెస్

విశాలాంధ్ర - పులివెందుల: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాం ధీ ప్రధాని కావాలని ఆ పార్టీ పులి వెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు తిరుపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ క్రమంలో ఆయన ఆది వారం కదిరి పట్టణంలోని ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామికి కొబ్బరికా యలు కొట్టారు. ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడు తూ ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీల కు గట్టి పోటీ ఇచ్చామన్నారు. ఆయా రాష్ట్రాల్లో నైతిక విజయం సాధించా మన్నారు. రానున్న ఎన్నికల్లో దేశమంతటా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లు ఘన విజయం సాధిస్తారని తదనం తరం రాహుల్ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.